క్లుప్తంగా

ఆలయంలో ప్రత్యేక పూజలు



ఊట్కూరు: మండలంలోని కొల్లూరులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ బీరప్ప ఆలయంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణారెడ్డి, కొత్తకోట సిద్దార్థరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవికుమార్‌యాదవ్, నాయకులు గోపాల్‌రెడ్డి, కుర్వ మల్లేష్, రంజిత్‌రెడ్డి, రాంరెడ్డి, వేమారెడ్డి, వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ యువజన సంఘం ఏర్పాటు

మద్దూరు: మండలంలో ఆదివారం అంబేడ్కర్ యువజన సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా డేవిడ్, ఉపాధ్యక్షుడిగా నరేష్, వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, సంయుక్త కార్యదర్శిగా రవికుమార్, కోశాధికారిగా నర్సింహ, వెంకటయ్య, సలహాదారులు ఆంజనేయులు, కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులుగా తిర్మలయ్య, రాజు, బసప్ప, కొండన్న, చందు, జయవర్ధన్‌ను ఎన్నుకున్నారు.

మిలాద్ ఉన్ నబీ ర్యాలీ



మక్తల్: పట్టణంలోని మిలాద్ ఉన్ నబీ ర్యాలీని ఆదివారం ముస్లింలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మసీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, సిద్దార్థరెడ్డి, రవికుమార్, గోపాల్‌రెడ్డి వివిధ పార్టీలకు చెందిన రహీంపటేల్, అబ్దుల్‌రహిమాన్ మన్సూర్, జంషీర్, శంషోద్దీన్, నూరోద్దీన్, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి



మద్దూరు: ప్రభుత్వం ఎరుకలి వారిని గుర్తించి సబ్సిడీరుణాలు మంజూరు చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని శివాలయంలో సంఘం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఏకలవ్య కమ్యూనిటీ హాల్‌ను మంజూరు చేయాలని, సబ్సిడీపై రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కిష్టప్ప, బాలప్ప, రాచప్ప, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ బీఎస్పీ



పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలం నాగరాలలో ఆదివారం ఇంటింటికి బీఎస్పీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఘనపురం కృష్ణ మాట్లాడుతూ బీఎస్పీతోనే బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎల్లస్వామి, గుడిసె ధర్మ, దేవుని శ్రీనివాస్, రాము, రాజు, కురుమూర్తి, బొక్కలయ్య, నాగేష్, పులేందర్ స్వామి, గట్టయ్య, గణేష్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు

అమరచింత: మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, కమిషనర్ మహమ్మద్ ఖాజాకు కార్మికులు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ కార్మికులను క్రమబద్ధీకరించాలని, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని, రూ.21వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8నుంచి సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. 3వ తేదీన హైదరాబాద్‌లో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే కార్యక్రమాల్లో మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ప్రేమ్‌కుమార్, హరికృష్ణ, తిప్పన్న, నాగరాజు, సునీల్, కాకి శ్రీను, రవీందర్, గొల్ల శ్రీను, కతలప్ప, లక్ష్మణ్, మాధవి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



ఆయిల్ మిల్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మాగనూర్: గ్రామీణ ప్రాంతాల్లో ఉండే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది నేటి సమాజంలో వారు కంటు ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ప్రధానమంత్రి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా మండలానికి చెందిన లక్ష్మీయాదవ్‌కు మంజూరైన నూతన ఆయిల్‌మిల్ యూనిట్‌ను ఆయన టెంకాయ కొట్టి, రిబ్బన్ కట్టింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల ఆర్థికంగా ఎదగాలని 30శాతం సబ్సిడీతో ప్రత్యేకమైన డబ్బులు ఇవ్వడం చాలా మంచి పరిణామమన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించి అందరికి ఆదర్శంగా నిలువాలన్నారు. కార్యక్రమంలో మాగనూర్ సర్పంచ్ రాజు, జెడ్పీటీసీ వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఏపీఎం వనిత, వైస్‌ఎంపీపీ తిప్పయ్య, సీసీ గంగధార్, రుక్మిణి, పావని, బాబు, గ్రామపెద్దలు మధుసూదన్‌రెడ్డి, వాకిటి శ్రీనివాసులు, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాలకు గురికావొద్దు



వృద్ధులను సన్మానిస్తున్న రెవెన్యూ అధికారులు

నారాయణపేట రూరల్ : ప్రజాస్వామ్యంలో 18సంవత్సరాలు నిండిన ప్రతి వయోజనులకు రాజ్యాంగం ఓటుహక్కును కల్పించిందని, ఎవరు కూడా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రాణాప్రతాప్ సింగ్ అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ వేడుకల్లో పాల్గొని పట్టణంలోని పలువురు వృద్ధులను శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారి జీవితంలో ఓటుహక్కును వినియోగించుకున్న సందర్భాలపై ఉపన్యసించారు. ఎలాంటి సందర్భాల్లోనైన తమ ఓటును వదులుకోలేదని, అన్నిరకాల ఎన్నికల్లో పాల్గొని ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నట్లు తెలిపారు. నమ్మకమైన వారికి ఓటువేయాలని, కుల, మతాలు, డబ్బులు, ఇతర ప్రలోభాలతో ఓటు వేస్తే సమాజం వెనకడుగు వేస్తుందన్నారు. కార్యక్రమంలో డీటీ నారాయణ, ఆర్ఐ శ్రీనివాస్, బాలరాజు, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

కొడంగల్ అభివృద్ధి ఘనత రేవంత్‌రెడ్డిదే



మాట్లాడుతున్న వార్ల విజయ్ కుమార్

కోస్గి: ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో రేవంత్‌రెడ్డి చేసిన అభివృద్ధిపనులే తప్ప కొడంగల్‌కు కొత్త నిధులేమీ రాలేదని టీపీసీసీ సభ్యులు వార్ల విజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్‌ను దత్తత తీసుకున్న కేటీఆర్, కేసీఆర్ కొడంగల్‌కు చేసిన అభివృద్ధి ఏమీలేదని అన్నారు. రేవంత్‌రెడ్డి హయంలో చేసిన అభివృద్ధికి, ప్రస్తుతం అధికారంలో ఉన్న నరేందర్‌రెడ్డి చేసిన అభివృద్ధికి చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. కొడంగల్, కోస్గి రహదారులకు నిధులు రేవంత్‌రెడ్డి హయంలోనే జరిగాయని, కొత్త నిధులు ఏమి తెచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు వార్ల విజయ్‌కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్, రమేష్‌రెడ్డి, అన్న కిష్టప్ప, నాగులపల్లి నరేందర్, సీసీ వెంకటయ్య, గోవర్ధన్‌రెడ్డి, భానునాయక్, గిరిప్రసాద్‌రెడ్డి, రాజేశ్వర్, దేవేందర్, మోహన్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, మైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభచాటిన క్రీడాకారులు



మెడల్స్ సాధించిన పేట క్రీడాకారులు

నారాయణపేట రూరల్: రాష్ట్రస్థాయి సౌత్‌జోన్ అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటారు. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1న కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన పురుషుల లాంగ్ జంప్‌లో మురళి గోల్డ్ మెడల్, సాయికుమార్‌రెడ్డి సిల్వర్‌మెడల్‌లను సాధించారు. అదేవిధంగా పరుగుపందెంలో మహేష్ సిల్వర్‌మెడల్, డిస్కస్‌త్రోలో కాంస్య, హై జంప్‌లో జనార్ధన్ గోల్డ్ మెడల్, జునెలిన్‌త్రోలో రవికుమార్ కాంస్య పతకం సాధించారు. ఈ మేరకు వీరిని అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు అథ్లెటిక్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

ఎల్కోటి ఎల్లారెడ్డి ఆశయసాధనకు కృషి

ఊట్కూరు: మాజీ మంత్రి ఎల్కోటి ఎల్లారెడ్డి ఆశయసాధనకు కృషిచేద్దామని ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి అన్నారు. మండలంలోని ఆదివారం జయంతిని ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, ఎల్కోటి జనార్దన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మద్దూరులో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

మద్దూరు: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో చదివిన 1982–83 సంవత్సర పదోతరగతి విద్యార్థులు ఆదివారం స్థానిక ఓ గార్డెన్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. గురువులు రాంరెడ్డిని సన్మానించారు. అనంతరం వారి తీపి గుర్తులను నెమరువేసుకున్నారు. వీరు చదివిన పాఠశాలకు బీరువాను ప్రధానం చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకట్‌రాములుగౌడ్, బాలజీ, బాల య్య, శ్రీశైలం, భీంరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, లాల్యనాయక్, శ్రీనివాస్, విజయ్‌కుమార్, సంతోసమ్మ, మైనోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: పట్టణంలో ఆదివారం భారతి విద్యానికేతన్ పాఠశాలలో చదివిన పదోతరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం వారు జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గురువు రాఘవేందర్‌రావు, అరవింద్, కురుమూర్తి, శేఖర్‌రెడ్డి, భీమేష్, రవికుమార్, మోహన్‌బాబు, వెంకటేష్ పాల్గొన్నారు.



ఊట్కూరులో..

ఊట్కూరు: మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీ య సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 1975–76 పదోతరగతి విద్యార్థులు కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం తమకు చదువు చెప్పిన గురువు నారాయణను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోవిందప్ప, డా. ఎల్కోటి జనార్దన్‌రెడ్డి, చిన్నసాయిలుగౌడ్, కళావతి, అనిల్‌రాజు, గోపాల్‌రెడ్డి, రాముగౌడ్, జనార్ధన్‌రెడ్డి, విజయ్ కుమార్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెట్టడం తగదు

పెబ్బేరు రూరల్: రుణమాఫీ విషయంలో కొందరు బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురిచేయడం తగదని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి శ్రీరామ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018 వరకు రూ.లక్ష లోపు ఉన్న రుణాలను మాఫీ చేశామని ప్రభుత్వం ప్రకటించగా.. చాలామంది రైతుల రుణాలు మాఫీ కాలేదని, రుణాలను చెల్లించాలని బ్యాంకర్లు నోటీసులు ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రుణమాఫీ డబ్బులను బ్యాంకులకు పంపాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, అందుకు రైతులను బాధ్యులను చేస్తూ నోటీసులు ఇవ్వడం సరికాదన్నారు. రైతులపై బ్యాంకర్ల వేధింపులకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. పాన్‌గల్ మండలంలో రుణమాఫీ సమస్య అధికంగా ఉందని తెలిపారు. రుణమాఫీలో ఏమైనా అడ్డంకులు ఉంటే బ్యాంకర్లు గుర్తించి పరిష్కరించుకోవాలని కోరారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ, కుర్మయ్య, పెద్ద హనుమంతు, చిన్న హనుమంతు ఉన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



మక్తల్‌లో మాట్లాడుతున్న బాలకృష్ణారెడ్డి



కోస్గిలో రాస్తారోకో నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

మక్తల్: అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని నాయకులు బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏళ్లుగా పనిచేస్తున్న అంగన్‌వాడీలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. శాంతియుతంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తున్న అంగన్‌వాడీలను అధికారులు బెదిరింపులకు పాల్పడడం తగదన్నారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, రూ.26వేల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమం ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రవికుమార్‌యాదవ్, గోపాల్‌రెడ్డి, గద్వాల్ రవికుమార్, ఆంజనేయులు, రాములు, నర్సింహ, మండల కన్వీనర్ గోవింద్‌రాజు, నర్సింహ, శివకుమారి, సునీత, మంజుల, విజయలక్ష్మి, జమున, మంజుల, రాధిక, శ్రీలత, అంబిక, జయమ్మ, కవిత, లక్ష్మి, సుకన్య, సునీత, సురేఖ, మల్లమ్మ, భాగ్యమ్మ, లింగమ్మ, వెంకటమ్మ, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె ఆదివారంతో 21వ రోజుకు చేరింది. నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం పాలమూరు–తాండూర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈమేరకు.. సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా నామమాత్రపు వేతనాలతో పనిచేసిన అంగన్‌వాడీలకు ఉద్యోగభద్రత కల్పించి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు రాష్ట్రంలోని అంగన్‌వాడీలకు గ్రాట్యూటీ చెల్లించాలన్నారు. పదవీ విరమణ చేసిన టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలు చెల్లించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రతినిధులు చంద్రకళ, ఉమామహేశ్వరి, బారతీ, రమాదేవి, పుష్పలత, ప్రమీల, ప్రసన్న పాల్గొన్నారు.

'పాలమూరు'తో గ్రామాలకు సాగునీరు

కోయిల్‌కొండ: మండలంలోని ప్రతి గ్రామానికి పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుతో సాగునీరు అందుతుందని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొన్గుబండతండా, అయ్యవారిపల్లి, ఉబ్బడితండా, పల్గుతండా, రాజీవ్‌నగర్‌తండాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాలకు, మోదీపూర్‌లో కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం నల్లవల్లి ప్రధాన రహదారిపై లైట్లను, స్టేజీ వద్ద ప్రాంగణాన్ని, అభంగపట్నంలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఎంపీపీ శశికళ, జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ జయరాములు, తహసీల్దార్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లపుడితే రూ. ఐదువేలు..

ఉబ్బడతండాలో సర్పంచ్ శాంతి ఆడపిల్ల పుట్టిన వారికి రూ.ఐదువేల నజరానాను ఇవ్వడంపై ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ప్రశంసించారు. ఆదివారం చెక్కును లబ్ధిదారుకు అందజేశారు.

గ్రామాల్లో ముమ్మరంగా స్వచ్ఛభారత్



అప్పిరెడ్డిపల్లిలో రోడ్లు శుభ్రంచేస్తున్న గ్రామస్తులు



కోస్గిలో చెత్తను తొలగిస్తున్న బ్యాంకు అధికారులు

నారాయణపేట రూరల్: కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. ఆయా పంచాయతీలోని ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో ప్రధాన వీధులను చీపుర్లతో శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కోస్గి: స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా ఆదివారం అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకంలో భాగంగా అధికారులు స్వచ్ఛతలో పాల్గొని చెత్తను తొలగించారు. ఎస్‌బీఐ బ్యాంకు అధికారులు మేనేజర్ అనంత నాగు, ఫీల్డ్ ఆఫీసర్ అరుణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ శశిధర్, చైర్‌పర్సన్ మ్యాకల శిరీష, ఓంప్రకాష్, రాఘవేందర్‌గౌడ్, లక్ష్మీకాంత్, సిబ్బంది అంజి. కరుణాకర్, మోనేశ్, రమేష్ పాల్గొన్నారు.

మక్తల్: పట్టణంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు అంబాదాస్‌రావు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లోని వీధుల గుండా పరిసరాలు పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో కమిషనర్ బాల్‌రాంనాయక్, డిస్టిక్ చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు, నరేందర్, కోళ్ల వెంకటేష్, ఆంజనేయులు, నర్సింహులు, శేఖర్, రాజుపాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని పగిడిమారిలో ఆదివారం సర్పంచ్ సులోచనమ్మ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. గ్రామ పురవీధులలో ముళ్లపొదలను గ్రామస్తులు తొలిగించారు. పారిశుద్ధ్య పనులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జాఫర్, కార్యదర్శి నాగిరెడ్డి, ఉపసర్పంచ్ మహబూబ్‌అలీ, విష్ణుమూర్తిగౌడ్, కాశీం, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు పలు కాలనీలో పసరాలు పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలోని ఆదివారం వివిధ గ్రామాల్లో పలు పార్టీల నాయకులు, అధికారులు స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. గ్రామాల్లోని వీధుల గుండా చీపుర్లతో ఊడ్చారు. ప్రతి ఒక్కరూ ఇంటితోపాటు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు ప్రజలకు సూచించారు.

మాగనూర్: మహాత్ముని కలను నిజం చేద్దామని ఎంపీడీఓ శశికళ అన్నారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు ఆదివారం ఎక్‌తారీక్ ఎక్‌గంట కార్యక్రమాన్ని మండలంలో గ్రామ పంచాయతీలలో నిర్వహించారు. ప్రజలు ప్రతి ఒక్కరూ చెత్తను వీధుల్లో వేయకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీఓ జైపాల్ రెడ్డి, పంచాయతీకార్యదర్శులు పాల్గొన్నారు.

కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి



ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న కార్మికులు

మక్తల్: మధ్యాహ్నభోజన పథకం కార్మికులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఇఫ్టూ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కిరణ్, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా సబ్‌డివిజన్ కార్యదర్శి భగవంతు మాట్లాడుతూ.. కార్మికులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అప్పులు చేసి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వెంకట్‌రాంరెడ్డి, ఆంజనేయులు, జిల్లా ఇఫ్టూ అధ్యక్షుడు కిరణ్, నర్సింహులు, పద్మమ్మ, ఖుట్బో, బాబమ్మ, లలిత, ప్రవీణ్, వెంకటమ్మ, పద్మమ్మ, అనిత, వెంకటమ్మ, లక్ష్మి, జ్యోతి, రాజమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛన్ రూ. 10 వేలకు పెంచాలి



ధర్నా కరపత్రాన్ని విడుదల చేస్తున్న నాయకులు

మాగనూర్: దివ్యాంగుల పింఛన్ రూ. 10 వేలకు పెంచాలని దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కాశప్ప, మండల అధ్యక్షుడు పూంజనూర్ బాబు అన్నారు. ఆదివారం స్థానిక శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈనెల 9న చలో హైదరాబాద్ ధర్నా కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 21రకాల వైకల్యాల ప్రకారం సుమారు 43.04 లక్షల మంది వికలాగుంలు ఉన్నారని వీరిలో 5.16 లక్షల మందికే పెన్షన్లు వస్తున్నాయన్నారు. దివ్యాంగుల హక్కుల పరిరక్షణ చట్టంలో పేర్కొన్న అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 250యూనిట్ల ఉచిత విద్యుత్ అందించాలని, ఆర్టీసీ, రైల్వేలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యోగ నియామకల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలని తెలిపారు. వీటితో పాటు మరికొన్ని డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. అనంతరం దివ్యాంగుల మండల కమిటీని ఎకగ్రీవంగా ఎనుకున్నారు. కార్యక్రమంలో నాయకులు రవి, నర్సింహులు, గోపాల్, తాయప్ప పాల్గొన్నారు.

మోదీ సభకు తరలిన నాయకులు



ఊట్కూరు నుంచి సభకు తరలివెళ్తున్న నాయకులు

నారాయణపేట రూరల్ : బీజేపీ ఆధ్వర్యంలో పాలమూరులో ఆదివారం నిర్వహించిన బహిరంగసభకు పట్టణం, మండలం నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఆయా గ్రామాలు, వార్డుల్లోని నాయకులు జెండా ఊపి వాహన శ్రేణులను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. విద్యా, వైద్య రంగాల అభివృద్ధే ధ్యేయమని, బీసీ, గిరిజన వర్గాలు తగిన ప్రాధాన్యతతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఉంటాయన్నారు. నాగరావు నామాజీ, రతంగపాండురెడ్డి, శ్రీనివాసులు, రఘురామయ్యగౌడ్, సత్యాయాదవ్, నాగిరెడ్డి, లక్ష్మి, కెంచెశ్రీను, రాము, మణి, కిట్టు పాల్గొన్నారు.

కృష్ణా: మహబూబ్‌నగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన ప్రధాని మోదీ బహిరంగసభకు మండలం నుంచి భారీగా తరలివెళ్లారు. ఈ మేరకు.. మండల అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అన్నిరకాలుగా అభివృద్ధికోసం కేంద్ర ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించిందని గుర్తుచేశారు. సోమశేఖర్‌గౌడ్, నల్లె నర్సప్ప, కిష్టప్ప, రాఘవేంద్ర, శక్తిసింగ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మోదీ బహిరంగసభకు మండలం నుంచి భారీగా తరలివెళ్లారు. ఊట్కూరు, బిజ్వార్, పెద్దపొర్ల, పులిమామిడి తదితర గ్రామాల నుంచి బీజేపీ కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. తరలివెళ్లినవారిలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్, రమేష్, ఎంపీటీసీ కిరణ్, హన్మంతు తదితరులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడం ఏమనగా నా క్లయింట్ అయిన శ్రీమతి. కల్వాల్ పద్మ తరపున చేయు ప్రకటన ఏమనగా, శ్రీమతి. కల్వాల్ పద్మ భర్త కె. వెంకట్ రెడ్డి, వీరి నివాసము నస్యాయి గ్రామము, గుర్మిట్‌కాల్ తాలుక, యాదగిరి జిల్లా గారు పళ్ళ బుజుర్గు గ్రామ శివారు, నారాయణపేట మండలము, నారాయణపేట జిల్లా నందు గల సర్వే నెం.495, ప్లాటు నెం.55, విస్తీర్ణం: 150.00 చ.గజములు, కల్వాల్ పద్మ గారు ఖరీదు చేసినటువంటి విక్రయ దస్తావేజు నెం. 1465/2008, ఇట్టి ప్లాటుకు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు నెం. 1465/2008, రిజిస్టర్ విక్రయ దస్తావేజు తేది: 08-09-2023 నాడు రిజిస్ట్రేషన్ ఆఫీసు నారాయణపేట దగ్గర పోగొట్టుకున్నట్టు నా క్లయింట్ తెలియచేసినారు మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి దరఖాస్తు చేసుకోబడినది. ఇట్టి దస్తావేజు ఎవరికైనా దొరికినచో క్రింది అడ్రసుకు సంప్రదించగలరు.

సం/- దామోదర్ గౌడ్
అడ్వకేట్, నారాయణపేట - 509210
సెల్: 9440886453, 7780786209.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99516 02829
మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 97051 35557
నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785
వనపర్తి జిల్లా: 95539 55603
జోగులాంబ గద్వాల జిల్లా: 95539 55603
నారాయణపేట జిల్లా: 90109 62007
Office mail : advtmbnr@gmail.com